imma™

Andhra Jyothi

Karvy Finance

Date: 25-04-2011 | Edition: Bangalore | Page: 6 | Source: Bureau | Clip size (cm): W: 7 H: 10

Clip: 1 of 1

# మూడేళ్లలో 3 వేల కోట్లు

## ● కార్వీ ఫైనాన్స్ రుణ వితరణ లక్ష్యం

KARVY Finance
we make it possible

హైదరాబాద్: కార్వీ గ్రూప్ కంపెనీ కార్వీ ఫైనాన్స్ మూడేళ్లలో 3000 కోట్ల రూపాయల రుణ వితరణను టార్గెట్‌గా పెట్టుకుంది. మార్చి నాటికి కంపెనీ రుణ వితరణ రూ. 355 కోట్లు కాగా 2013-14 నాటికి ఈ లక్ష్యాన్నిసాధిస్తామని కంపెనీ సిఇఒ అమిత్ సక్సేనా ప్రకటించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వెయ్యి కోట్లు, 2012-13లో రెండు వేల కోట్లు, 2013-14లో మూడు వేల కోట్ల రూపాయల రుణ వితరణ లక్ష్యాలకు సంబంధించి రోడ్‌మ్యాప్‌ను రూపొందించామని అన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లోని అవకాశాలను చేజిక్కించుకోవడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించగలమని సక్సేనా తెలిపారు. కార్వీ ఫైనాన్స్ 2010-11లోనే లాభాల బాటలోకి అడుగుపెట్టింది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ 11 కోట్ల రూపాయల నికరలాభాన్ని ఆర్జించింది.

షేర్లు, బంగారం, ఆస్తులు తనఖా పెట్టుకొని కంపెనీ రుణాలను అందిస్తోంది. ఇప్పటివరకూ షేర్లపై రూ. 200 కోట్లు, ప్రాపర్టీపై రూ. 145 కోట్లు, బంగారంపై 15 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు సక్సేనా తెలిపారు. సగటున బంగారంపై 50 వేల రూపాయలు, ప్రాపర్టీపై కోటి రూపాయల వరకూ కార్వీ ఫైనాన్స్ రుణ వితరణ చేస్తోంది.